www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 28 సెప్టెంబర్ 2023

పోలింగ్ బూత్‌లు ఓటర్లకు అందుబాటులో ఉండాలి

మాట్లాడుతున్న గోపాలకృష్ణ

పీలేరు: ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పోలింగ్ బూత్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి గోపాలకృష్ణ తెలిపారు బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో పోలింగ్ బూత్‌ల పునర్విభజనపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ సమయంలో ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి తగిన వీలు కల్పించాలని, ఓ కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకొచ్చేందుకు రాజకీయ పార్టీల నాయకులు పారదర్శకతను పాటిస్తూ తమతో సహకరించాలన్నారు. సమావేశంలో పీలేరు, కలికిరి, కెవి పల్లి, కలకడ, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాల తహశీల్దార్లు ధనుంజయులు, భాగ్యలత, నరసింహులు, ప్రదీప్, ఫిరోజ్ ఖాన్, టిడిపి, బిఎస్‌పి ప్రతినిధులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

- ధర్నాలో సిపిఎం నాయకులు

రాజంపేట : ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ట్రూ అఫ్ ఛార్జీల పేరుతో ప్రజలపై విద్యుత్ బిల్లుల భారాలు వ్యతిరేకిస్తూ బుధవారం ఆర్‌డిఒ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.చంద్రశేఖర్, చిట్వేలి రవికుమార్, పందికాళ్ల మణి మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల మోతతో ప్రజలకు షాక్ కొట్టిస్తున్న ప్రభుత్వ విధానాలు, ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా 2022 కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లు చట్టం తెచ్చిందని విమర్శించారు. ఫిక్స్‌డ్ ఛార్జీలు, సర్వీస్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, ట్రూ అఫ్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఛార్జీల పేరుతో విద్యుత్ వాడుక బిల్లు కన్నా, ప్రభుత్వ అవసరాల ఆదాయ బిల్లులే ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యుత్ యూనిట్ ధర భారీగా పెంచారని, అసలు ఛార్జీల కన్నా కొసరు ఛార్జీలు ఎక్కువగా కస్టమర్ సేవల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ పాలక ప్రభుత్వాలే చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రజలపై విద్యుత్ భారాలు మోయలేని విధంగా వేసి అమలు చేస్తున్నారన్నారు. మీటర్ నిర్వహణ ఛార్జీలు విధిస్తున్నారని తెలిపారు. సెల్ ఫోన్లకు ఎలా రీఛార్జ్ చేసుకుంటున్నామో, విద్యుత్ బిల్లులను రీఛార్జ్ చేసుకునే పద్ధతి తీసుకొచ్చి అమలు చేయనున్నారని చెప్పారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణల షరతులు అమలులో భాగంగానే విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి విద్యుత్ ఉద్యమంలో అమరులైనారని, నేటి 23 ఏళ్లయిందని, ప్రజల ప్రాణాలు పోతే తప్ప పాలకులు కళ్ళు తెరవని దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. నేటి మోయలేని విద్యుత్తు భారాలు తగ్గేవరకు బషీర్‌బాగ్ ఉద్యమ స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యుత్ ఛార్జీలు నూటికి నూరు శాతం పెంచి నిర్బంధంగా వసూలు చేస్తున్నారన్నారు. టు ఆఫ్ ఛార్జీల పేరుతో ప్రజల నుంచి డబ్బు పాలకులు పిండుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 2022 విద్యుత్ చట్టం రాకముందే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం 2021లోనే రూ.3,669 కోట్లు ప్రజలపై విద్యుత్ భారాలు వేసి వసూలు చేసిందని చెప్పారు. విద్యుత్ సంస్కరణలు బిల్లు 2022 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ఆపాలని కోరారు. 18 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం శంకర మాన్యాలు ప్రజలు పట్టిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ, జాన్ ప్రసాద్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, నందకుమార్, పెనగలూరు మండలం సిపిఎం కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

మదనపల్లె అర్బన్: విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యం కావాలని సిపిఎం పట్టణ కార్యదర్శి డి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలను, ప్రజా ఉద్యమాల నిర్బంధనలపై నిరసిస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారం ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం మోపటం దారుణమన్నారు. అప్పుల కోసం వైసిపి ప్రభుత్వం కేంద్ర విద్యుత్ సంస్కరణలకు దాసోహం అవడం శోచనీయమన్నారు. ప్రజలపై విద్యుత్ భారం తీవ్రంగా ఉందని తెలిపారు. సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, సర్‌ఛార్జీలు, అదనపు లోడ్ డిపాజిట్లు, అదనపు కస్టమర్ ఛార్జీలు వివిధ రూపాల్లో ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, అశోక్, రమణ, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, చలపతి పాల్గొన్నారు.

మదనపల్లె : సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నిధుల వినియోగంపై విచారణ చేపట్టాలి

- ఎపి గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రామయ్య

డిఆర్‌ఒకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై విచారణ చేపట్టాలని ఎపి గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకట్రామయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు అన్నారు. బుధవారం స్వచ్ఛభారత కార్మికుల సమస్యలపై జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర వ్యాప్తగా నిర్వహించిన ఆందోళన ఫలితంగా గ్రామాల్లో పనిచేస్తున్న స్వచ్ఛభారత కార్మికులకు రెండేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలకు ఇవ్వాలని పంచాయతీరాజ్ కమిషనర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారులు, సెక్రటరీలు కుమ్మక్కై జీతాలు రాక పస్తులున్న కార్మికుల కడుపు కొట్టి నిధులను పక్కదారి మళ్లించారని విమర్శించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు జిల్లాకు దాదాపు రూ.పది కోట్లకుపైగా విడుదలైందన్నారు. మూడు నెలలుగా రాయచోటి, సంబేపల్లి, సుండుపల్లి, వాల్మీకిపురం, గుర్రంకొండ, కలకడ, పీలేరు మండలాల్లోని గ్రామ పంచాయతీలకు జీతాలు ఇవ్వలేదన్నారు. కాటిమాయకుంట, దిగువ అబ్బవరం, యండపల్లి, పొలిమేరపల్లి, పెద్దతిప్పసముద్రం, వీరబల్లిలో కనీసం ఒక నెలా కూడా వేతనం ఇవ్వలేదన్నారు. కొన్ని పంచాయతీల్లో అధికారులు తమ వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల ద్వారా చేతివాటం ప్రదర్శించి నిధులు కొల్లగొట్టి కార్మికుల కడుపుకొట్టారని గట్టిగా అడిగితే ఉద్యోగం నుండి తీసేస్తామని బెదిస్తున్నారని వివరించారు. హైకోర్ట్ 2020 జూన్ 27వ తేదీన కార్మికులను విధుల నుండి తొలగించరాదని ఆదేశాలిచ్చినా జిల్లాలో పది మందిని తొలగించారని తెలిపారు. జీతాలు రాలేదని కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి ఉన్నా డిఎఒ అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు నాదగ్గరికి రావొద్దని చెప్పి బెదిరిస్తున్నదని తెలిపారు. ఇప్పటికైన 15వ ఆర్థిక సంఘ నిధులను పూర్తి స్థాయిలో కార్మికుల వేతనాల కోసం వెచ్చించి జీతాలు రాని పంచాయితీ మీద దృష్టి సారించాలని పేర్కొన్నారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా నిరవధిక సమ్మెబాట పడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్ నాయక్, రెడ్డెయ్య, ఆంజనేయులు, కె.నాగ బసిరెడ్డి, రెడ్డిబాబు పాల్గొన్నారు

నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

భవ్యశ్రీ హంతకులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-రాయచోటి

చిత్తూరు జిల్లా పెనుమూరు మండలానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో తీసుకెళ్లి గ్యాంగ్ రేప్‌కు పాల్పడి అతి కిరాతకంగా హతమార్చిన మానవ మృగాలను తక్షణ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్ బాలిక తల్లిదండ్రులు తమ బిడ్డ కనపడలేదని ఈనెల 17న పెనుమూరు ఎస్సై కి ఫిర్యాదు చేసినప్పటికీ ఆయన స్పందించలేదని ఆయన వెంటనే స్పందించి అనుమానితులపై చర్యలు తీసుకుని ఉన్నట్లయితే భవ్యశ్రీ ప్రాణాలతో బయటపడేదని ఎస్ఐ నిర్లక్ష్యంతోనే భవ్యశ్రీ ప్రాణాలు పోయినాయని విమర్శించారు. కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యకర్త ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, వడ్డెర విద్యావంతుల వేదిక నాయకులు మారుతి శంకర్, కుంచపు రెడ్డయ్య, చల్లారెడ్డి అన్నయ్య, రమణ, న్యాయవాదులు నాగార్జున రవిశంకర్ రజక సంఘం అధ్యక్షుడు రమేష్, ఒపిడిఆర్ సభ్యులు అక్బర్ అలీ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** బహుజన యువసేన మదనపల్లి ఆధ్వర్యంలో విద్యార్థిని భవ్యశ్రీని హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బుధవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బివైఎస్ అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ భవ్యశ్రీ అనే విద్యార్థి అత్యాచారం చేసి, హింసించి హత్య చేసి బావిలో పడేసిన వారిని అరెస్టు చేయాలన్నారు. కార్యక్రమంలో బివైఎస్ చిరు, హరీష్, సంతోష్, గణేష్, నవీన్, సుధాకర్, బాబా, పూర్ణ, జగదీష్, సోమశేఖర్ పాల్గొన్నారు. **పీలేరు:** పెనుమూరు విద్యార్థిని మరణంపై నిజా నిజాలు నిగ్గు తేల్చి, మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ తెలిపారు. అంబేద్కర్ కూడలిలో ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సంపత్ పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 27 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక విశ్వహిత డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్స్‌లో 27 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యా అధికారి బి.హరికృష్ణ తెలిపారు. 70 మంది విద్యార్థులు హాజరు కాగా మూడు కంపెనీలు డిహెచ్ఎల్, ఫ్లిప్కార్ట్, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలు పాల్గొన్నట్లు తెలిపారు. అందులో 27 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఉదయ్ భాస్కర్ అభినందించారు.

రక్తహీనత సమస్యలను అధిగమించాలి

ప్రజాశక్తి-పీలేరు

గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లలు, తల్లుల్లోని రక్తహీనత సమస్యలను అధిగమించాలని పీలేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ రాజమ్మ తెలిపారు. బుధవారం స్థానిక ఇందిరానగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణం కోసం తల్లీ, పిల్లలు, గర్భిణులు, బాలింతలను ఆరోగ్యంగా ఉంచాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అందుకోసమే పోషణ మాసోత్సవాలను నిర్వహిస్తూ ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తల దగ్గర ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేయించారు. కార్యక్రమంలో పీలేరు ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప, సిహెచ్ఒ నిషిత, మహిళా పోలీసులు షర్మిల, కవిత, ఆశ వర్కర్ కృష్ణమ్మ, అంగన్వాడీ కార్యకర్తల సంఘం రాష్ట్ర కన్వీనర్ చిన్నమ్మ, కార్యకర్తలు శాంత, రోజ, కళావతి, లక్ష్మీ, పార్వతి, గౌసున్నీసా, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో 127 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు. బుధవారం కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్‌సేతు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, డాక్టర్ అజ్మతుల్లా ఖాన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, పిఆర్ఒ లయన్ గౌతమ్‌రెడ్డి, లయన్ మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ విద్యార్థులకు ద ృష్టి లోపాలు లేకుండా ఉన్నప్పుడు మాత్రమే వారు చక్కగా అభ్యసించగలరన్నారు. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఉచితంగా కంటి అద్దాలు అందజేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కలగా 'ఏకలవ్య పాఠశాల'

- ◆ గిరిజన బాలికలకు అందని ద్రాక్షలా సెంట్రల్ సిలబస్
- ◆ ప్రతిపాదనలు పంపడంలో ఐటిడిఎ అధికారుల నిర్లక్ష్యం
- ◆ రాబోయే విద్యా సంవత్సరంలోనైనా గిరిజనుల ఆశ నెరవేరేనా ?

ప్రజాశక్తి - రాజంపేట

మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాల్లో ఉంటున్న గిరిజనుల పిల్లలకు విద్య అందని ద్రాక్షలా మారింది. ముఖ్యంగా వారి కోసం నాణ్యమైన విద్యనందించేందుకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఏకలవ్యవ మోడల్ పాఠశాలలను జిల్లాలో ఏర్పాటు చేయకపోవడంతో గిరిజనుల పిల్లలు విద్యకు దూరవుతున్నారు. 1997-98 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం గిరిజనుల్లో అక్షరాస్యతా శాతం పెంచి వారిని గిరిజనేతరుల తరహాలో విజ్ఞానాన్ని పెంపొందించేలా దేశవ్యాప్తంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలో 38 పాఠశాలలున్నాయి. 20 వేల గిరిజన జనాభా కలిగిన ఒక నియోజకవర్గం లేదా ఒక బ్లాక్‌లో ఏకలవ్య పాఠశాలను ఏర్పాటు చేయాల్సింది. గిరిజన బాలబాలికలకు కో-ఎడ్యుకేషన్ విధానంలో నాణ్యమైన సెంటల్ సిలబస్ విద్యను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి అమలు చేస్తోంది. జిల్లాలో రైల్వేకోడూరు నియోజకవర్గంలో అత్యధికంగా ఎరుకల, యానాది సామాజికవర్గానికి చెందిన జనాభా 25 వేల వరకు ఉంది. ఇలాంటి విద్యా సంస్థ నెలకొల్పి జవహర్ నవోదయ తరహా విద్యను గిరిజన విద్యార్థులకు అందించాల్సిన అవసరముంది. ఈ వ్యవస్థ ప్రారంభమై నేటికి 25 ఏళ్లవుతున్నా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు జిల్లాలో ఒక్క అడుగు పడలేదంటే ఆశ్చర్యం కలగకమానదు. 20 వేల గిరిజన జనాభా ఉంటే పాఠశాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. రైల్వేకోడూరు నియోజకవర్గానికి పాఠాశాలను ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలున్నాయి. ఈ ప్రాంతంలో ఏకలవ్య స్కూల్‌ను ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు ప్రజలు కోరుతున్నా జిల్లా యంత్రాంగం ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర కేంద్రానికి పంపడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఏకలవ్య పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్యతోపాగు భోజన వసతి సౌకర్యం ఉంటుంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ఏర్పాటుకు భవనం, ఆట స్థలం కోసం స్థలం కేటాయించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాల్సి ఉంది. ఏకలవ్య మోడల్ స్కూల్స్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఉన్నప్పటికీ మన జిల్లాలో లేకపోవడం బాధాకరం. ఇందులో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థికీ విద్యా, భోజన, వసతి, ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం గతంలో ఏటా రూ.62 వేలు ఇచ్చే వారు. ప్రస్తుతం రూ.1.09 లక్షలు అయింది. గిరిజనులకు ప్రత్యేక స్కూల్ ఎక్కడా లేదు. ఒక రైల్వేకోడూరు మండలంలో మినీ గురుకుల బాలికల పాఠశాల మాత్రమే ఉంది. బాలికలకు మాత్రమే గిరిజన గురుకులాలు ఉన్నాయి. బాలురకు ఎక్కడా లేకపోవడంతో గిరిజనులకు చాలా అన్యాయం జరుగుతోంది. రైల్వేకోడూరు నియోజకవర్గం నెల్లూరు ఐటిడిఎ యానాదుల ప్రత్యేక కార్పొరేషన్ పరిధిలో ఉంది. యానాదులు అభివృద్ధి కోసం ఐటిడిఎ ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా రాబోయే విద్యా సంవత్సరంలోనైనా ఐటిడిఎ అధిక్నాలు, ప్రజాప్రతినిధులు, నాయకులు గిరిజనుల పిల్లల విద్యాభివృద్ధి కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపి స్కూల్ మంజూరుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాఠశాల ఏర్పాటు చేయాలి

గిరిజన విద్యార్థులకు ఏకలవ్య మోడల్ స్కూల్స్ వరంలాంటిది. వారికి నాణ్యమైన విద్య అందించేందుకు రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలి. ఈ నియోజకవర్గంలో 35 వేలకు పైగా జనాభా ఉన్నారు. రాబోయే విద్యా సంవత్సరంకు స్కూల్‌ను తెరిచి గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలి.

- జలకం శివయ్య, జిల్లా అధ్యక్షులు, యానాదుల సంక్షేమ సంఘం, అన్నమయ్య జిల్లా.

ప్రతిపాదనలు పంపుతాం

ఏకలవ్య మోడల్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం. నిధుల కొరత కారణంగానే ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యమవుతోంది. రైల్వేకోడూరు మండలంలో పాఠశాల నిర్మాణానికి 20 ఎకరాల స్థలం మంజూరు చేయాలని తహశీల్దార్‌కు ప్రతిపాదనలు పంపామం. తహశీల్దార్ నుంచి ఇంకా అనుమతులు రాలేదు. అనుమతులు వచ్చిన వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

- అబ్‌సలాం, గిరిజన సంక్షమ జిల్లా అధికారి, అన్నమయ్య జిల్లా.

చలో విజయవాడను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

చలో విజయవాడ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం 30వ తేదీన చేపట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ పిలుపునిచ్చారు. బుధవారం చలో విజయవాడ పోస్టర్లను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్ని జిల్లా కేంద్రాలలో చలో కలెక్టరేట్‌లు నిర్వహించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభు త్వం పోలీసులు చేత విద్యార్థి సంఘ నాయకులను, విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. సమస్యల పరి ష్కారం కోసం విద్యార్థులు రోడ్డెక్కితే సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూడటం దారుణమన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు 7 నెలల మెస్, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయకపోవడం సరికా దన్నారు. పెరిగిన ధరలకు అనుగునంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచమని అడిగితే ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇంటర్మీడియట్ విద్యా ర్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా విద్యార్థులు చదువులు ఎలా కొంసాగించాలని ప్రశ్నించారు. విద్యాసంవత్సరం ప్రారంభమై 4 నెలలు అవుతున్న నాడు నేడు పనులు ఇంకా పూర్తి కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల విలీనం పేరుతో ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు విద్యార్థులకు అండగా ఉంటానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పూర్తిగా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునేందుకు చలో విజయవాడ చేపట్టామని తెలిపారు. విద్యార్థులు వేల సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చందు, జిల్లా కమిటీ సభ్యుడు సునీల్ నాయక్, చెన్నకేశవ, బాలకొండయ్య, చాంద్ బాషా పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల పోస్టోర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉపేంద్ర, కమిటీ సభ్యులు సతీష్, హరి, బబ్లు, చెంగయ్య, వినయ్ పాల్గొన్నారు.

జిఒ 102ను అమలు చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 102ను చిత్తశుద్ధితో అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా కో -కన్వీనర్ డిసి వెంకటయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా ఉండకుండా పోస్టులను ప్రకటించాలన్నారు. కొన్నేళ్లుగా ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయ లేదన్నారు. సమయపాలన బట్టి భర్తీ చేయాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలోని బ్యాక్ లాక్ పోస్టులను కలెక్టర్ తెప్పించి చర్యలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, కుమార్, సుబ్బయ్య పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-రాయచోటి

ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం మాట్లాడుతూ అంతర్జాతీయ సమాజంలో పర్యాటకం మీద అవగాహన పెంచుకోవటం, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ విలువలను ప్రభావితం చేయడంలో దోహద పడుతుందన్నారు. రాయచోటిలోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పర్యాటక రంగంలోని వివిధ రకాలు అనగా ఆధ్యాత్మిక, మెడికల్, టెంపుల్, ఎకో టూరిజం తదితర పర్యాటకాల గురించి వివరించామన్నారు. పర్యాటక రంగంలోని వివిధ ఉపాధి అవకాశాల గురించి తెలిపామన్నారు. హార్సిలీహిల్స్, మల్లయ్య కొండ, గుండాలకోన తదితర ప్రదేశాలు ఎకో టూరిజంకు అనువైనవిగా తెలిపారు. గుర్రంకొండ కోట, అడుపూరు బౌద్ధస్తూపాలు చరిత్రకు నిలువెత్తు నిదర్శనాలన్నారు. జిల్లాలోని ఇటువంటి పర్యాటక ప్రదేశాలను ప్రజలందరూ సందర్శించాలని కోరారు. అనంతరం 26న నిర్వహించిన వ్యాసరచన వకృత్వపు పోటీల బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి భరత్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు స్వస్తి పలకాలి

ప్రజాశక్తి-పీలేరు

విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు స్వస్తి పలికి, ఉత్సాహం, ఉత్తేజాలకు చేరువ కావాలని పీలేరు ప్రభుత్వ వైద్యశాల అనేస్తేషలోజిస్ట్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎ.భారతి తెలిపారు. గురువారం ఆమె స్థానిక ఎంజెఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో విద్యార్థులకు "డిప్రెషన్, పోస్ట్ కోవిడ్ అండ్ ఇంక్రీజియస్ కార్డియాక్ ఫెయిల్యూర్స్" అనే అంశంలో అవగాహన కల్పించారు. నేటి యువత ప్రతి చిన్న విషయానికి డిప్రెషన్‌కు లోనతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వాటిని ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులకు ఆమె కొన్ని ఉదాహరణలతో కూడిన సూచనలతో వివరించారు. అలాగే కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని చెప్పారు. చివరగా ముఖ్య అతిథిని వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీణ గ్రేస్, కంప్యూటర్ విభాగాధిపతి ఎంబిఎ సురేష్ పాల్గొన్నారు.

వాహనాలకు సైలెన్స్‌లు తప్పనిసరి : సిఐ

పీలేరు: ఆటో కార్మికులు తాము నడిపే వాహనాల పత్రాలతో పాటు ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ విధిగా కలిగి ఉండాలని పీలేరు అర్బన్ సిఐ మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక చిత్తూరు రోడ్డులోని రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆటో కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటోలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా యూనిఫామ్ ధరించి ఉండాలని సూచించారు. రహదారులపై ఆటోలు నడిపే సమయంలో ప్రమాదాలు జరగకుండా వేగాన్ని నియంత్రించి నడపా లని చెప్పారు. అనుమానిత వ్యక్తులు ఆటోలో ఎక్కినప్పుడు పోలీసులకు సమా చారం అందించి సహకరించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్రా అధ్యక్షులు ఎస్.బోదేషావలి, జిల్లా ఉపాధ్యక్షులు. ఖాసీం పట్టణ. ఉపాధ్యకులు. సుబ్బారావు. వెంకటేష్. లవకుమార్, శివ, నాగరాజ, బంగాంచు రమణ, ఆర్కెట్, చంద్ర, మాధవ రెడ్డి, ఎస్. ఖాదర్ బాష, జాఫర్, హుస్సేన్, హరి, శివనాయక్, బాబాయ్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విజ్‌డమ్ విద్యార్థులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

జిల్లాస్థాయి ఖోఖో, కబడ్డీ క్రీడల పోటీలకు విజ్‌డమ్ విద్యాసంస్థల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ టి.ప్రదీప్ అడ్మిన్ డైరెక్టర్ టి.మదన్‌మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామై దానంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ వారు నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. అండర్-14 ఖోఖో బాలికల విభాగంలో బి.హేమ, పి.నిహారిక, అండర్-17 ఖోఖో బాలికల విభాగం లో యజ్ఞిక, అండర్-14 ఖోఖో బాలుర విభాగంలో జి జస్వంత్, అండర్-17 కబడ్డీ విభాగంలో మదన్‌సాయి, దీక్షిత్‌లు అద్భుత ప్రతిభ చూపి జిల్లా సాయి పోటీలకు ఎంపి కయ్యారని తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులను డైరెక్టర్ ప్రదీప్ , అడ్మిన్ డైరెక్టర్ మదన్‌మహన్‌తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు షబ్బీర్, శివకుమారిలో అభినందించారు. **సుండుపల్లె :** మండల కేంద్రమైన సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 30మంది విద్యార్థులు వివిధ క్రీడలలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న, ఫిజికల్ డైరెక్టర్లు రవీంద్రరాజు, రాధారాణిలు తెలిపారు.ఎస్‌జిఎఫ్ క్రీడలలో భాగంగా సుండుపల్లె ఉన్నత పాటశాల విద్యార్థులు వివిధ క్రీడలలో సుండుపల్లె మండల, రాజంపేట నియోజక వర్గ స్థాయిలలో అండర్-14, అండర్-17 బాలురు, బాలికల విభాగాలలో జరిగిన పోటీలలో తమ ప్రతిభను చాటుకున్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జాకీర్ హుస్సేన్

స్నేహభావంతో మెలగాలి

ప్రజాశక్తి-కలకడ

ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహబంధం మెలగాలని సోషల్‌వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నడిమిచర్ల ఎస్‌సి బాలురవసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలోని విద్యార్థులు తమ తల్లి దండ్రులను వదిలి ఇక్కడ ఉన్నారని, వారిని కన్న బిడ్డల వలె చూసు కోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. మెనూ ప్రకారం భోజనం అందిం చాలని, కాస్మో టిక్ చార్జీలు ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరిని క్రమశిక్షణ కలిగేలా వారిని తీర్చి దిద్దాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిం చి వారి పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. విద్యార్థులతో కలిసి ఉదయపు భోజనం చేసినట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డెన్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఉరుసు ఉత్సవాలు

ప్రజాశక్తి -రాయచోటి టౌన్

ఉత్సవాలకు ముస్తాబైన దర్గా

పట్టణం పాతరాయచోటిలో వెలిసి యున్న హజరత్ జమాలుల్లా బాబా ఉరుసు మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా దర్గాలోని బాబా మజార్లతో పాటు దర్గా ఆవరణాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పాత రాయచోటి పీర్ల మకాన్ నుంచి జెండాను ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గాకు చేరుకుంది. అనంతరం గంధం ఉత్సవాన్ని నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. మిలాదున్నబి పురస్కరించుకొని నేడు ఉరుసు మహోత్సవం జరగనుంది. గురువారం నిర్వహించబోయే అన్నదాన కార్యక్రమంలో మతసామరస్యానికి ప్రతీకగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

హుండీ ఆదాయం రూ.2.38 లక్షలు

ప్రజాశక్తి-రాయచోటి

సంబేపల్లె గ్రామంలోని శ్రీ నల్లగంగమ్మ దేవర రాయి నల్లగంగమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.2,38 లక్షలు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ జనార్దన్, ఇఒ కొండారెడ్డి పేర్కొన్నారు. ఆలయ సిబ్బంది పర్యవేక్షణలో మే 26 నుంచి ఈనెల 27వ వరకు నాలుగు మాసాల హుండీ ఆదాయం లెక్కింపు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు వివి.ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, అనంత చలపతి, మురుగేష్, ఆలయ అర్చకులు వెంకట శేషయ్య, ఆలయసిబ్బంది, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నా మట్టి..నా దేశం

ప్రజాశక్తి-బి కొత్తకోట

పెద్దతిప్పసముద్రం మండలంలోని కమ్మ చెరువు పంచాయతీలో నా మట్టి -నా దేశం కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన నా మొట్టి నా దేశం కార్యక్రమాన్ని కమ్మచెరువు సర్పంచ్ నరసమ్మ ఆధ్వర్యంలో మట్టి నమూనాలు సేకరించి కలశ పూజలు చేశారు. స్వతంత్ర సమర యోధులు త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ మట్టిని రాజధాని ఢిల్లీకి పంపించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు రెడ్డి, వైసిపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, గొల్లపల్లి అరవిందరెడ్డి, సెక్రెటరీ మంజునాథ్, వెల్ఫేర్ శోభ పాల్గొన్నారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బి ట్రేటర్, చిత్తూరు.

DRCF No.334/2022

M/s కపిలేశ్వర్ చిట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మదనపల్లి.

...డిస్‌ప్యూటెంట్

Vs

షేక్ షమీమ్, వగైరాలు. ...అపోనెంట్స్

అపోనెంట్ నెం.1కు నోటీసు

అపోనెంట్ నెం.1 షేక్ షమీమ్, W/o ఖాదర్‌వల్లి, వయస్సు 51 సం॥లు, ముస్లిం సాకిన్ డోర్‌నెం.2-250-ఇ-4-26, రెడ్డిస్ కాలనీ, మదనపల్లి, చిత్తూరు.

డిస్‌ప్యూటెంట్ డిస్‌ప్యూట్ బాకీ మొత్తం రూ.2,04,280/-లు రాబట్టుకొనుటకు గాను మీ పైన దావా దాఖలు చేసి డిస్‌ప్యూట్‌లో అపోనెంట్ నెం.1 అయిన మీరు 30.9.2023న తేదీన ఉదయం 11.00 గంటలకు డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ఆఫీస్ ఆఫ్‌ది డిస్ట్రిక్ రిజిస్ట్రార్ అండ్ స్టాంప్స్ డిపార్ట్‌మెంట్, చిత్తూరు నందు హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేనియెడల మీ పరోక్షమున డిస్‌ప్యూట్ తీర్మానించబడును.

By Order of the Hon'ble Deputy Registar of Chits/ Arbitrator, Chittor, O/o The District Registar and Stamps Department, Chittor.

సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎంపిపి

బి.కొత్తకోట : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శంకరయ్య

ప్రజాశక్తి-బి.కొత్తకోట

సమస్యల పరిష్కారమే ఎజెండాగా మండలం సాధారణ సర్వసభ్య సమావేశం జరిగిందని, మండలాభివృద్ధి కోసం ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎంపిపి లక్ష్మీనరసమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల సమావేశాని ఎంపిడిఒ శంకరయ్య ప్రారంభించారు. ఎంపిపితో పాటు జడ్‌పిటిసి రామచంద్రయ్య యాదవ్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు అరుణ్‌కుమార్‌రెడ్డి సభా వేదికపై ఆహ్వానించారు. జడ్‌పిటిసి రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రతి సచివాలయంలోనూ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వాలంటీర్లు పనితీరు మెరుగుపరచుకోవాన్నారు. ఎంపిడిఒ శంకరయ్య మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే మండల సర్వసభ వేశానికి వచ్చినప్పుడు ప్రతి శాఖకు చెందిన అధికారులు మూడు రోజులు ముందే నివేదిక సమర్పించాలని తెలిపారు. మూడు సర్వసభ సమావేశానికి హాజరుకాని ఎంపిటిసిలపై రాజ్యాంగబద్ధంగా వారి పదవి నుంచి తొలగిస్తామని వెల్లడించారు. విద్యుత్ శాఖ ఎఇ గిరిధర్ మాట్లాడుతూ మండలంలో రెండు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించేందుకు అనుమతులు వచ్చాయని అందులో భాగంగా మండలంలోని రెండు విద్యుత్ సబ్ స్టేషన్లకు నిర్మాణానికి అనుమతులు వచ్చినట్లు తెలిపారు. 1782 ఎస్‌సి, ఎస్‌టి ఉచిత విద్యుత్ కోసం రూ.3.88లక్షలు ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. పశువైద్యురాలు కిరణ్మయి మాట్లాడుతూ పాడి పశువులకు అనారోగ్యంతో ఉన్నప్పుడు అత్యవసర సమయంలో 1962 ఫోన్ చేస్తే అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని ప్రజలు ఈ అంబులెన్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధిహామీ అధికారి మంజుల, ఎంఇఒలు రెడ్డిశేఖర్, భువనేశ్వరాచారి, డిటి మొహమ్మద్‌అన్సారి, ఇఒపిఆర్డిఇ అశ్విని, మండలం ప్రత్యేక ఆహ్వానితుడు అరుణ్‌కుమార్‌రెడ్డి, ఎఎస్‌ఐ బొజ్జాయక్, కానిస్టేబుల్ శేఖర, ఎంపిటిసిలు సుబ్బయ్యనాయుడు, రామసుబ్బారెడ్డి, సర్పంచులు వేమలేటికోటి రవి, గుడిపల్లి సర్పంచ్ రఘు, బడికాయలపల్లి సర్పంచ్ ఆదెప్పగౌడ్, వైస్ ఎంపిపి ఖాదర్‌వలి, కో-ఆప్షన్ నాసర్, ఎంపిడిఒ, ఎఒ థామస్, ఎంపిడిఒ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోకాళ్లపై సర్పంచ్ నిరసన

గాలివీడు : సర్పంచ్ వ్యవస్థకు గౌరవం లేకుండా పోయిందని మండల సర్వసభ్య సమావేశంలో పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 73, 74 గుర్తుకు లేకుండా పోతున్నాయని, సమావేశాల్లో సర్పంచ్‌లకు సముచిత స్థానం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి జల్లా ప్రభావతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిడిఒ శేఖర్‌నాయక్ మాట్లాడుతూ గడప గడప కార్యక్రమం మండల కేంద్రంలో పూర్తయిందని, ప్రతి గ్రామ సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున రూ.3.20 కోట్లు మంజూరైందన్నారు. ఉపాధి హామీ కింద రూ.60 లక్షల పనులు గవర్నమెంట్ నుంచి ఆమోదం పొందాయని అని పేర్కొన్నారు. పిహెచ్‌సి వైద్యాధికారి రఫిక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జబ్బులను గుర్తించి జగనన్న ఆరోగ్య సురక్షలోనే వ్యాధి నిర్ధారణ చేసి నలుగురు వైద్య సిబ్బంది వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు చంద్రారెడ్డి, చిన్నరెడ్డి, సర్పంచులు దీప్తి, కేశవరెడ్డి, కొర్లకుంట సర్పంచ్ ఎంపిటిసి అమాన్‌చ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సెక్రెటరీలు, హౌసింగ్ ఎఇ, పిఆర్‌ఎఇ , వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

గాలివీడు : మోకాళ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న సర్పంచ్ పార్థసారథిరెడ్డి

శెట్టిగుంటలో లేగదూడల ప్రదర్శన

ప్రదర్శనకు తీసుకొచ్చిన లేగదూడలు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లేగ దూడల ప్రదర్శనను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శెట్టిగుంటలో నిర్వహించారు. ఎనిమిది నెలల లోపు లేగదూడలను మండలంలోని శెట్టిగుంట, జ్యోతి కాలనీ, ఉప్పరపల్లె,కె.ఆర్ కండ్రిక వెంకటరెడ్డి పల్లి, లక్ష్మీగారిపల్లి, యానాదిపల్లి గ్రామ రైతులు వారి లేగ దూడలను ఈ ప్రదర్శనలో ఉంచారు. దాదాపు 60 లేగ దూడలు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ లేక దూడల పోటీలలో మొదటి బహుమతి యేసు ఉప్పరపల్లికు చెందిన కేశవరెడ్డి అనే రైతుకు చెందిన లేగదూడకు ద్వితీయ బహుమతి కె.ఆర్‌ఖండిగకు చెందిన రైతు శ్రీకాంత్ అనే రైతు లేగదూడకు,తృతీయ బహుమతి జ్యోతి కాలనీకి చెందిన లీలమ్మ మహిళా రైతుకు చెందిన లేగదూడకు లభించింది. పోటీలకు ఎంపికైన లేగ దూడల రైతులకు అధికారులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇఒ, డిఎల్‌డిఒ రమేష్, రాజంపేట డిప్యూటీ డైరెక్టర్ విజయభాస్కరరావు, చిట్వేలి ఎడి కేడి.ప్రసాద్, రైల్వేకోడూరు ఏడి సురేష్ రాజు, పశువైద్యాధికారులు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ నాగశిరీష సిబ్బంది విజయలక్ష్మి, బ్రాహ్మణి, ధనంజయ, హరిచరణ్, శివశంకర్, సాంబశివరావు, జనార్ధన్, బాలసుబ్రమణ్యం రైతుల పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని రక్షించవచ్చునని డిసిహెచ్‌ఎస్ డాక్టర్ డేవిడ్ సాల్మన్ తెలిపారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ హెల్త్ మేళ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజంపేట ఏరియా ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం అన్ని దానాలలోకి మహాదానమని పేర్కొన్నారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన దాతలు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. పిపి యూనిట్ కొరకు కొత్తగా నిర్మిస్తున్న భవనాలలో వార్డు ఆపరేషన్ థియేటర్ కావాలని, ఏరియా ఆసుపత్రి నందు వీడియో కాన్ఫరెన్స్ గదిని ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డిని పోరాటం జరిగిందని తెలిపారు. వారి వినతుల పట్ల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఒ చెన్నకృష్ణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేశ్వరరాజు, వైద్యులు శేఖర్, వికాస్, లక్ష్మీప్రసన్న, సౌజన్య, రాష్ట్ర సిహెచ్ఓఎస్ గౌరవ అధ్యక్షులు పిల్లి పిచ్చయ్య, టిబి సూపర్వైజర్ జయప్రకాష్, యుడిసి సిద్ధిరామయ్య, నీరజ పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిసిహెచ్‌ఎస్ డేవిడ్ సాల్మన్

చంద్రబాబు అరెస్టు అన్యాయం : ఆర్‌ఆర్

రామాపురం :కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రమేష్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-రామాపురం

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని అలాంటి వ్యక్తిని జైల్లో పెట్టడం అన్యాయమని, ఆయన కోసం మేము ప్రాణాలైనా ఇస్తాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కు మార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాచపల్లి పంచాయతీ గంగనేరు క్వార్టర్స్ లో బుధవారం టిడిపి శ్రేణులతో నేను సైతం కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇప్పించడంతో వేలాది మంది యువత ఉద్యోగ అవకాశాలు పొంది దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఎప్పుడు రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే చంద్రబాబు నాయుడు పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎటువంటి ఆధారాలు లేని కేసుల్లో అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడానికి ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి ఇన్‌ఛార్జి చింతపించల రామకృష్ణగౌడ్, నాయకులు రామాంజులు నాయుడు, గాలివీటి నాగేందర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, మదన. చాన్‌బాషా, శివారెడ్డి, వంగిమళ్ళ నాగభూషణ్‌రెడ్డి, సుబ్బరామయ్య, రామ్మోహన్, యువరాజ్, ఖలీల్ పాల్గొన్నారు. **రాయచోటి :** ఏ తప్పు చేయని నాయకుడు చంద్రబాబు నాయుడని,అన్యాయంగా ఆయనను జైలుకు పంపడం దారుణమని ఏ ఇంటికి వెళ్ళినా ప్రతి ఇంట ప్రతి మహిళ నోటా అదే మాట వస్తోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి అన్నారు. యోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాయచోటి పట్టణంలోని కొత్తపేట రామపురంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును వివరిస్తూ,చంద్రబాబుతో నేను అనే కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి, బిసి సాధికారిక రాష్ట్ర కన్వీనర్ గుట్ట బాబు, తెలుగు యువత రాజంపేట కార్యదర్శి జావీద్, కార్యదర్శి రఫీ ఆటో ఖాదర్‌బాషా, సలీం, రజాక్‌అయుబ్, సోషల్ మీడియా నాయకులు ,మహేంద్ర పాల్గొన్నారు.

తంబళ్లపల్లి : మల్లయ్యకొండను సందర్శిస్తున్న టూరిజం ప్రతినిధులు

మల్లయ్యకొండను సందర్శించిన టూరిజం ప్రతినిధులు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని బుధవారం టూరిజంశాఖ కన్సల్టెంట్లు రెడ్డిపల్లి అభిషేక్, వంశీలు సందర్శించారు. పూజారి ఈశ్వరప్ప మల్లికార్జునులు వారికి స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థలాలను పరిశీలించారు. వెలుగు మల్లమ్మ ఆలయం, ఎలకతీర్థం, వీరన్న గుహ, గౌరమ్మ ఆలయం, అక్కడే ఉన్న వ్యూ పాయింట్ , భగీరథ చలం ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పరాయి వాని అరుగు ప్రాంతంలో స్థలాన్ని పరిశీలించారు. మల్లయ్యకొండపై అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుకూలమే అని నిర్ధారించారు. వీరి పర్యటన నివేదికలను టూరిజం శాఖ అధికారులకు నివేదిస్తామన్నారు. వీరి వెంట నాయకులు మెడికల్ షాప్ నారాయణరెడ్డి, వైస్ఎంపిపి కరీం, రామ్మూర్తి, శేఖర్ ఉన్నారు.

30న 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-తంళ్లపల్లె

మండలంలోని బాల్ రెడ్డి గారి పల్లి పంచాయతీలో ఈనెల 30వ తేదీ జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పిహెచ్‌సి డాక్టర్ అనుపమ ఎంపిడిఒ సురేంద్రనాథ్‌లు తెలిపారు. జగనన్న సురక్ష ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎఎన్ఎంలు, వాలంటీర్లు ఇంటింటి సర్వేలో కుటుంబ సభ్యుల కార్డులను గుర్తించారు. మండలంలో ఇప్పటివరకు సుమారు 20వేల రకాల పరీక్షలను నిర్వహించారు. ఈ క్యాంప్‌కు నలుగురు ప్రత్యేక డాక్టర్లు హాజరవుతారని ఉచితంగా వైద్య చికిత్సలు అందించి మందులు పంపిణీ చేస్తారన్నారు. అన్ని రకాల వ్యాధులకు ప్రత్యేకంగా చికిత్స చేస్తారని చెప్పారు. అనారోగ్యంతో ఉండే వారు తప్పక ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మెడికల్ క్యాంపు నిర్వహణకు బలక వారి పల్లె ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య సలహాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆశాలత, సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు అప్పిరెడ్డి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ వెంకట శివకుమార్

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

ప్రజాశక్తి-గాలివీడు

మద్యం సేవించి వాహనాన్ని నడపరాదని ఎస్ఐ వెంకట శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆటోడ్రైవర్లనుద్దేశించి మాట్లాడుతూ ఓవర్ లోడ్ వేసుకొని పైన కింద చుట్టూ ఎక్కువ మంది ప్రయాణీకులకు వెళ్లకూడదన్నారు. పతి ఒక్క డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండి యూనిఫామ్ ధరించాలని సూచించారు. నిషిద్ధమైన వస్తువులను ఆటోల ద్వారా ట్రాన్స్ఫర్ చేస్తే గాని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వాహనంలో ఉన్న ప్రయాణికులను క్షేమంగా వర్గం ఇస్తానని చేర్చడానికి ప్రతి ఒక్కరు అనుభవం కలిగి అర్హత కలిగి లైసెన్స్ పొంది ప్రజల ప్రాణాలు ఎటువంటి అవాంఛను సంఘాలు జరగకుండా జాగ్రత్తలు సూచనలు పాటించాలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఇఒలు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-రామాపురం

మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఆదిమూలం రామచంద్ర, వెంకట్ రామ్‌రెడ్డిలను నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో బుధవారం ప్రధానోపాధ్యాయురాలు, కాంప్లెక్స్ సెక్రెటరీ హెచ్ మనోహరి, ఆధ్వర్యంలో దుశ్శాలువా ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, ఉత్తమ విద్యను అందించిన వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 జయచంద్ర, ఉపాధ్యాయులు రఫీ, నరసింహారెడ్డి, రమేష్‌రెడ్డి, ఆంజనేయులు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరిని కలిసిన గంటా నరహరి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

నారా భువనేశ్వరితో గంటా నరహరి

టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్‌ఛార్జి గంటా నరహరి బుధవారం రాజమండ్రిలో మర్యాద పూర్వ కంగా కలిసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు దృష్టిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించి, తెలుగు జాతి కోసం అహర్నిశలు శ్రమించిన ప్రజా నాయకుడు చంద్రబాబును అక్రమ కేసులలో ఇరికించి వైసీపీ ప్రభుత్వం శునకానందం పొందుతోందని తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. రాబోవు రోజులలో రాజంపేట పార్లమెంటు పరిధిలో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

నగర పంచాయతీ ఎఇగా రాజేంద్ర

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ నూతన ఎఇగా ఎస్.రాజేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో హిందూపురం మున్సిపాలిటీ విధులు నిర్వహిస్తున్న ఆయనను డిప్యూటేషన్ మీద బి.కొత్తకోట నగర పంచాయతీ ఏఈగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిషనర్, సిబ్బందితో కలిసి సమన్వయంతో పనిచేసి నగర పంచాయతీని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. నూతన ఎఇగా బాధ్యతలు చేపట్టిన ఎఇకి నగర పంచాయతీ అధికారులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న సరస్వతమ్మ

విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

ప్రజాశక్తి- పుల్లంపేట

మండల పరిధిలోని ఆర్ రాచపల్లి గ్రామంలో ఎంపిపి స్కూల్‌లో ఆర్.సరస్వతమ్మ మనువడు రుత్విక్ జన్మదినం సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, బలపాలు, చాక్లెట్ అందించారు. గతంలో కూడా పాఠశాలల్లోని విద్యార్థులకు భోజనం ప్లేట్లు, పాఠశాలకు పెద్ద బీరువా అందించామన్నారు ప్రతి సంవత్సరం పుట్టినరోజు నాడు పాఠశాలను విద్యార్థులకు తిథి భోజనం అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్నీ సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. విద్యాసామగ్రిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఆర్.సరస్వతమ్మ, పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఎస్.లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రీసర్వే లక్ష్యాలను పూర్తి చేయాలి : ఎడి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం రీ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా ఎడి జయరాజ్ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వే ను పభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. విఆఆర్ఒలు, విలేజ్ సర్వేయర్లు బాధ్యతగా పనిచేసే ప్రజలు, రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అసైన్మెంట్ భూములు డికెటి భూములు తదితర అంశాలపై తహశీల్దార్ నరసింహకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో విఆర్ఒలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

తహశీల్దార్‌తో మాట్లాడుతున్న ఎడి జయరాజ్